క్లుప్తంగా

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఖాళీగాఉన్న తెలుగు, కామర్స్, కంప్యూటర్ సైన్స్ పోస్టులకు అతిథి అధ్యాపకులతో భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులలో 55శాతం మార్కులు కలిగిన అభ్యర్థులు అర్హులని, సెట్, సెట్, ఎంఫిల్, పీహెచ్‌డీ అదనపు అర్హతలు, బోధనానుభవం కలిగిన వారికి ఎంపికలో ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 28వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని 31న జరిగే ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

శ్రీగంధం చెట్లు నరికివేత

రామన్నపేట : మండలకేంద్రంలోని జేపీ గార్డెన్స్‌లో శ్రీ గంధం చెట్లు నరికి వేసిన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగు చూసింది. గార్డెన్స్ యజమాని, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గార్డెన్స్‌లో ఆహ్లాదం కొరకు రకరకాల చెట్లను పెంచుతున్నారు. సుమారు ఐదేళ్ల కిందట నాటిన చెట్లు ఏపుగా పెరిగాయి. యజమాని హైదరాబాద్‌వెళ్లిన విషయం పసిగట్టిన గుర్తు తెలియని దుండగలు ఈనెల 22న రాత్రి సమయంలో గార్డెన్స్ లోపలికి ప్రవేశించి మూడు శ్రీగంధం చెట్లను నరికి వేశారు. మరో పద్నాలుగు చెట్లకు కాట్లు పెట్టారు. గార్డెన్స్ యజమాని జినుకల ప్రభాకర్ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ ఎం.లక్ష్మయ్య తెలిపారు.

సమస్యల పరిష్కారానికి దశల వారీగా పోరాటం

భువనగిరి : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా అన్నారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఉద్యమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, శ్రీధర్, వెంకటేశ్వర్, సంతోష్, లింగయ్య ఉన్నారు.

సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు



మరమ్మతులు చేయిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక దుర్గమ్మ గుడి నుంచి కొలనుపాక వెళ్లే దారిలో వర్షాలకు రోడ్డు మొత్తం ధ్వంసమైంది. దీంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. సోమవారం కౌన్సిలర్ సునిత శ్రీనివాస్‌రెడ్డి తన సొంత నిధులతో జేసీబీ సాయంతో మరమ్మతులు చేయించారు.

క్షేత్రస్థాయి పంటల పరిశీలన

మోటకొండూర్ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నుండి పత్తి పంటల రక్షణకు ఏరువాక శాస్త్రవేత్త మధుశేఖర్ మండల వ్యవసాయ అధికారి సుజాతలు సోమవారం సికింద్రనగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంధ్య, రైతులు సత్యనారాయణ, అమరేష్, బాలస్వామి, ఉన్నారు.

ఎన్‌సీసీ శిక్షణకు విద్యార్థుల ఎంపిక

రాజాపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం ఎన్‌సీసీ శిక్షణ కోసం విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా 31 తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్ చెందిన నాయబ్ సుబేదార్, కే జగన్నాథం, హవల్దార్, డీ చంద్రయ్య నాయకుడు పాఠాలలోని 8వ తరగతి విద్యార్థులను శారీరక పరీక్షలు నిర్వహించి 50 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గతేడాది శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహ్మాచారి, ఎన్‌సీసీ శిక్షకులు జీ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సన్మానం

తుర్కపల్లి : నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన గుగులోత్ మోతీలాల్ నాయక్ , భూసాని వెంకటేశ్, గుంటి శ్రీశైలంలను సోమవారం మండల బీఆర్‌ఎస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మెన్ బీకూనాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, నరేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు కరుణాకర్, మండల కోఆప్షన్ షరీఫ్, నాయకులు పాల్గొన్నారు.

ప్లాంటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

గుండాల : తెలంగాణ హరితహారంలో భాగంగా ఉపాధి హామీ పథకంలో అన్ని రకాల పండ్ల తోటలకు, పామాయిల్ , గట్ల వెంబడి చెట్ల పెంపకం, మునగ, అరకు ప్లాంటేషన్‌ల కొరకు రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఎంపీడీఓ జి.శ్రీనివాస్‌లు తెలిపారు. ఆసక్తి గల రైతులు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు గాని, మండల పరిషత్‌కార్యాలయంలో గాని సంప్రదించాలని కోరారు.

మణిపూర్ అల్లర్లపై మౌనం వీడాలి

- మణిపూర్ ఘటనపై ప్రజాసంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన



ఆలేరు పట్టణ కేంద్రంలోని శాంతి యుత ర్యాలీ చేస్తున్న క్రిస్టియన్లు



మోత్కూరు : పాలడుగులో నరేంద్రమోదీ దిష్టి బొమ్మ దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి : మణిపూర్‌లో శాంతియుత వాతావరణాన్ని నెలకోల్పాలని సీపీఎం మండల కమిటీ కార్యదర్శి దయ్యాల నర్సింహ అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో జరిగిన సంఘటనలకు నిరసనగా సోమవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని హన్మాపురం, వడపర్తి గ్రామాల్లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు మోటే ఎల్లయ్య, పాండాల మైసయ్య, రాగాల రాజేశ్వర్, రంగ నారాయణ, నరసింహ, పి భాగ్యమ్మ, పద్మ, కవిత, అర్చన పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మణిపూర్‌లోని క్రైస్తవులు, మహిళలకు రక్షణ కల్పించాలని క్రైస్తవ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని క్రిస్టియన్ కౌన్సిల్ పిలుపు మేరకు బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ చేపట్టారు. అనంతరం తహసీల్దార్ రామకృష్ణకు వినతీపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ.ఇస్సాక్, పీటర్, జాన్, సుధాకర్, చెక్కవెంకటేష్, ఎజాజ్ పాల్గొన్నారు.

వలిగొండ : మణిపూర్‌లో రెండు నెలలుగా మహిళలపై జరుగుతున్న హింస, దాడులు, హత్యల నివారణలో మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని వెంటనే ముఖ్యమంత్రి బీరన్‌సింగ్ రాజీనామా చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెరుగు వెంకటేశం, కొండే కిష్టయ్య, కందడి సత్తిరెడ్డి, బుగ్గ చంద్రమౌళి, కవిడే సురేష్, గర్దాసు నర్సింహా, పలుసం స్వామీ, రాదారపు మల్లేశం, దండెం నరుడి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : మణిపూర్ లో మహిళలపై అత్యాచారానికి పాల్పడి, నగ్నంగా ఊరేగించిన ఘటన దేశానికి సిగ్గుచేటు అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ అన్నారు. మణిపూర్ ఘటనను నిరసిస్తూ ఆ రాష్ట్ర సీఎం బీరేన్ సింగ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రావ్ చౌరస్తా వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కమిటీ సభ్యులు బందెల ఎల్లయ్య, కోటగిరి వీరబ్రహ్మం, రవి, సంతోష్, జానీ బాబా, నరేందర్ సింగ్, ఖాదర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మణిపూర్‌లో జరుగుతున్న ఘటనల పట్ల ప్రధాని నరేంద్రమోదీ స్పందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి బండారు నర్సింహ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీశైలం, నాయకులు ఎండీ.పాష, ధర్మయ్య, దాడి సురేందర్‌రెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, బత్తుల దాసు, దేప రాజు, ఊషయ్య, స్వామి, గోపాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిరసన

మణిపూర్‌లో చోటు చేసుకుంటున్న ఘటనలను నిరసిస్తూ ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో సోమవారం ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు రాచకొండ భార్గవ, నవీన్, శ్రావణ్, దిలీప్, శ్రీధర్, సాయి, ముజాహిద్, భరత్, ఓంకార్, తదితరులు ఉన్నారు.

మోత్కూరు : మణిపూర్ రాష్ట్రంలో గిరిజనులపై వరుసగా జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలకు నిరసనగా సోమవారం మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను సీపీఎం మండల శాఖ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో గుండు వెంకటనర్సు, నాయకులు ప్రభాకర్, ముత్తమ్మ, చంద్రయ్య, సోమరాజ్, లక్ష్మణ్, గంగయ్య, సైదులు పాల్గొన్నారు.

రామన్నపేట : మణిపూర్‌లో అల్లర్లను అదుపు చేయడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని సీపీఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి, జిల్లాకమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. మణిపూర్ అల్లర్లపై కేంద్రప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సోమవారం సుభాష్‌సెంటర్‌లో కేంద్రప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు గుండు వెంకటనర్సు, గాదె నరేందర్, యాదాసు యాదయ్య, బావండ్లపల్లి బాలరాజు, పిట్టల శ్రీనివాస్, ఎర్ర రవిందర్, మశం నరహరి, మునుకుంట లెనిన్, బావండ్లపల్లి సత్యం, శానగొండ వెంకటేశ్వర్లు, కూనూరు గణేష్ గంటెపాక శ్రీకృష్ణ, గంజి అశోక్, రాసాల రమేష్ పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీలో వందశాతం మౌలిక వసతులు కల్పించి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లిలోని 9, 10 వార్డుల్లో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాలు, పట్టణాలు సమగ్రాభివృద్ధి సాధిస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు భోగ భానుమతివిష్ణు, మోటె రజితరాజు, సయ్యద్ అజ్జు, మహేశ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం, కార్యదర్శి సీత శ్రవన్, చింతకింది కిరణ్, నోముల ఉపేందర్‌రెడ్డి, ఆనంద్, పెంటయ్య పాల్గొన్నారు.



డ్రెయినేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి



సర్టిఫికెట్లను అందజేస్తున్న ఏఎస్ నారాయణ

సంస్థాన్ నారాయణపురం : మహిళలు స్వయం ఉపాధి చేపట్టి ఆర్థిక స్వయం సమృద్ధి సాధించాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత ఏఎస్ నారాయణ సూచించారు. స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ సౌజన్యంతో సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహిస్తున్న టైలరింగ్, ఎంబ్రాయిడరీ ఉచిత శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన 74 మంది మహిళలకు సర్టిఫికెట్లు, మొక్కలను సోమవారం ఆయన అందజేశారు. అనంతరం సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ పీఎస్ సాయి రామలక్ష్మి మాట్లాడుతు రాష్ట్రంలోని 40 కేంద్రాల్లో ఇలాంటి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉమాదేవి, ప్రేంచందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు సికిలమెట్ల శ్రీహరి, సంస్థ ట్రైనింగ్ అధికారి విహారికృష్ణ, మినీ క్రాఫ్ట్స్ నిర్వాహకుడు, ఫ్యాషన్ డిజైనర్ కృష్ణమూర్తి, శివారెడ్డి, పరమేశ్, వినోద, హరిప్రసాద్ ఉన్నారు.

భువనగిరిలోనే మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి

భువనగిరి : జిల్లాకు మంజూరైన ప్రభుత్వ మెడికల్ కాలేజీను యాదగిరిగుట్టలో కాకుండా భువనగిరిలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అంబేడ్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ అతహర్ మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి మెడికల్ కాలేజీని భువనగిరిలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రమేష్, వాహేద్, యుత్‌కార్యదర్శి రాకేష్, నాయకులు సేహల్, నవీన్, లతీఫ్, వసీం పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు అందజేయాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

ఆలేరురూరల్ : గొలనుకొండ గ్రామంలోని పేదల ఇళ్ల స్థలాలను కొందరు నాయకులు అక్రమించుకున్నారని తిరిగి పేదలకు ఇవ్వాలని కోరుతూ సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వేంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట లబ్దిదారులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం కార్యాలయం ఎదటు వంటావార్పుతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడారు. ఆలేరు మండలంలోని గొలనుకొండ గ్రామంలో 42, 272 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమిలో 10.20 ఎకరాలలో 212 ప్లాట్లు ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాల క్రితం 179 మంది లబ్ధిదారులను గుర్తించి ఇళ్ల స్థలాలను పంపిణీ చేశారని పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. పేదల సమస్యలను పరిష్కరించకుంటే సీపీఐఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దర్నాలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వెంకటేష్, లక్ష్మీనారాయణ, పాల్, తీగల వెంకటేష్, హనుమంతు, బోడ బాగ్య లక్ష్మి, రవి, సుదాకర్, ఉప్పలయ్య, అమృత, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

రామన్నపేట : చేనేత కార్మికులు, మాస్టర్ వీవర్స్ వద్ద నిల్వఉన్న వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని చేనేత కార్మికసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బడుగు శంకరయ్య డిమాండ్ చేశారు. సోమవారం రామన్నపేటలో నిర్వహించిన చేనేత కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. మాస్టర్ వీవర్స్ వద్ద వస్త్రాలు నిలువ ఉండడం వల్ల కార్మికులకు పని కల్పించలేక పోతున్నారని తెలిపారు. చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరిపి వాటి బలోపేతానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నూలు సబ్సిడీని నేరుగా కార్మికుల ఖాతాలో జమ చేయాలని, గృహలక్ష్మి పథకం కింద వర్క్‌షెడ్లతో కూడిన ఇళ్లు నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లాకార్యదర్శి గుండు వెంకటనర్సు, సభ్యులు మిర్యాల భాస్కర్, ముశం నరహరి, గంజి అశోక్, ఏలూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : మాట్లాడుతున్న శంకరయ్య

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

భువనగిరి : మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన జీడిమడ్ల నాగిరెడ్డి(63)సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా చందుపట్ల పీఏసీఎస్ డివిడెండ్ నిధి ద్వారా మృతుని కుటుంబానికి రూ. 30 వేల ఆర్థిక సాయాన్ని చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, డైరెక్టర్లు శంకరయ్య, వెంకట్‌రెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ఈనెల 16న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పట్టణ కేంద్రానికి చెందిన పంతంగి శివశంకర్ కుటుంబాన్ని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి సోమవారం పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ.30వేల ఆర్థిక సాయం అందించారు. అదే విధంగా స్థానిక బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గోశిక భిక్షపతి, వనం ధనుంజయ, గోశిక పురుషోత్తం, పోలోజు శ్రీనివాస్‌చారి, భావనాఋషి, ధనుంజయ, మురళి, నరహరి, హరీష్, మహేష్, తదితరులు ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని దయనీయ స్థితిలో జీవనం సాగిస్తున్న వినుకొండ తారకమ్మ, నీరజలకు వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ అమిత్‌రెడ్డి సోమవారం రూ. 20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉమాదేవి, చందర్‌రెడ్డి, రామకృష్ణ, నవీన్

రాజాపేట : మండల కేంద్రానికి చెందిన తమ్మునూరి ఆనంద్‌కుమారుడు నెలరోజుల కిందట రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు రూ. 12వేల ఆర్థికసాయాన్ని ఆనంద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి, మండల పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు బాలలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ భాస్కరెడ్డి, నాయకులు భాస్కర్ గౌడ్, వెంకట్‌రాంరెడ్డి, గాల్‌రెడ్డి, శ్రీశైలం, తిరుమలేష్, జశ్వంత్ పాల్గొన్నారు.

ఓటరు జాబితా తయారీలో బీఎల్‌ఓల పాత్ర కీలకం



భూదాన్‌పోచంపల్లి : మాట్లాడుతున్న చౌటుప్పల్ ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి



మోటకొండూరు : బీఎల్‌ఓల సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ఓటరు జాబితా తయారీలో బీఎల్‌ఓల పాత్ర ఎంతో కీలకమని చౌటుప్పల్ ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లకు ఒకరోజు మండలస్థాయి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆగస్టు 21 ఓటరు ముసాయిదా జాబితాను ప్రకటిస్తారని చెప్పారు. ఏమైనా అభ్యంతరాలుంటే వాటిని స్వీకరించి సెప్టెంబర్ 3న తుది జాబితాను ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీరాభాయి, డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ ఎస్‌వీ రామరాజు, నరేందర్‌రెడ్డి, ఏఎస్‌ఓ నర్సిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సైదిరెడ్డి, వలిగొండ మండలం ఆర్ఐ మనోహర్, నరేశ్ పాల్గొన్నారు.

రాజాపేట : ఓటర్ జాబితా ఏర్పాటులో బూత్‌లేవల్ అధికారులే కీలకమని ఏఎల్‌ఎంటీ ఎస్ కృష్ణారెడ్డి, ఉమాశేఖర్, తహసీల్దార్ రవికుమార్‌లు అన్నారు. సోమవారం బీఎల్‌ఓలకు మడల పరిషత్ కార్యాలంలో ఫాం 6,7,8లపై బీఎల్‌ఓ యాప్‌లపై ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఆత్మకూరు(ఎం) : శాసన సభ ఎన్నికల సందర్భంగా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంతో పాటు కొరటికల్, పారుపల్లి, పల్లెర్ల గ్రామాల్లో ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాలను అధికారులు సోమవారం అధికారులు పరిశీలించారు. గ్రామాల్లో శాంతి భద్రతల సమస్య, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లుపై సమీక్షించారు. విద్యుత్ సౌకర్యం, ర్యాంప్ సౌకర్యం, మంచినీటి వసతి, పోలింగ్ సిబ్బంది వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. జయమ్మ, ఎస్ఐ దొమ్మేటి నాగరాజు, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి ఉన్నారు.

తుర్కపల్లి : ఓటర్ లిస్టును పారదర్శకంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులకు ఎన్నికల నిర్వహణ పైన శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాల వారీగా ఓటరు లిస్టును తయారు చేయాలని, ఓటర్ లిస్ట్ నిర్వహణలో ఎటువంటి అనుమానాలు వచ్చిన మీ పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి సలహాలు సూచనలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ ఉమాదేవి, అధికారులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : గ్రామాల్లో 18ఏళ్లు నిండిన అర్హులందరు ఓటు హక్కు పొందేలా చూడాలని డీఆర్‌డీఏ అధికారి నాగిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో మండల బీఎల్‌ఓ ఓటరు శిక్షణా కేంద్రంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ వీరస్వామి, నయాబ్ తహసీల్దార్ సురేష్, మాస్టర్ ట్రైనర్ వెంకటేష్, బీఎల్‌ఓలు ఉన్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

భూదాన్‌పోచంపల్లి : విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి చెందింది. ఈ ఘటన సోమవారం మండలంలోని పిలాయిపల్లి గ్రామ పరిధిలో చోటు చేసుకొంది. బాధిత రైతు కొలనుబాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రోజుమాదిరిగా వ్యవసాయ బావి సమీపంలో సోమవారం ఉదయం పశువులను మేపుతుండగా బందారపు దశరథకు చెందిన పొలం సమీపంలో కరెంట్ స్తంభం నుంచి తెగి కిందపడిన కరెంట్ వైరు గేదె కాళ్లకు తగలడంతో కరెంట్ షాక్ తగిలి గేదె మృతిచెందింది. మృతిచెందిన గేదె చుడితో ఉందని, మరో నెలరోజులైతే ఈనేదని రైతు తెలిపారు. దీని విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని చెప్పాడు. ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించి ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి చేస్తున్నాడు.

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి వినతి

భువనగిరి : మండలంలోని తుక్కాపురం గ్రామంలోని రంగనాయక ఆంజనేయస్వామి దేవాలయాల నిర్మాణం కోసం రూ.50లక్షలు మంజూరు చేయాలని కోరుతూ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి బీఆర్‌ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు ఆధ్వర్యంలో ఆ గ్రామ నాయకులు వినతిపత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో సర్పంచ్ నోముల పద్మ, ఎంపీటీసీ మల్లేష్, చైర్మన్ కృష్ణ, బీఆర్‌ఎస్ నాయకులు పుట్ట వీరేశం, సత్యనారాయణ, శేఖర్‌రెడ్డి, నరేష్, కొండల్‌లు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



ఆలేరు రూరల్ : మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే సునీత



చౌటుప్పల్ : గురుకుల పాఠశాలలో చెక్కు అందజేస్తున్న పిల్లలమర్రి శ్రీనివాస్



యాదగిరిగుట్టలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



రామన్నపేట : పొలంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

సాక్షి నెట్ వర్క్ : ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని సీహెచ్‌సీ ఆవరణంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట రోడ్డు పక్కన మొక్కలు నాటారు. అలాగే రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ స్వీట్లు పంపిణీ చేశారు. అన్ని మ ండల కేంద్రాల్లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలు చోట్ల రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

భువనగిరిలో భారీ వర్షం

భువనగిరి: భువనగిరి పట్టణంలో సోమవారం భారీ వర్షం కురిసింది. సుమారు 30 నిమిషాలు పాటుకురిసిన వర్షం వల్ల పట్టణంలోని ప్రధాన రహదారులు జలమయంగా మారాయి. డ్రెయినేజీలు పొంగిపోర్లాయి సాయంత్రం సమయం కావడంతో పాఠశాల, కళాశాల విద్యార్థులు, ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

టీడీపీ మండల, పట్టణ కార్యవర్గాల ఎన్నిక

మోత్కూరు : టీడీపీ మోత్కూరు మండల, పట్టణ నూతన కార్యవర్గాలను సోమవారం నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షులుగా దామరోజు సత్యనారాయణచారి, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా శ్రీను గౌడ్, కార్యదర్శులుగా ఎల్లేష్, కోశాధికారిగా యాదగిరి, ప్రచార కమిటీ కార్యదర్శిగా భూపాల్‌లు ఎన్నికయ్యారు. పట్టణ అధ్యక్షులుగా మహ్మద్ గాలిబ్, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా జనార్ధన్‌లను ఎన్నుకున్నారు.

సంక్షిప్త సమాచారం

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్‌లు సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 8వ వార్డులో సీఎం నిధులు రూ. 17లక్షలతో 250 మీటర్లు రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుడికి నివాళి

చౌటుప్పల్ : మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జెల్ల పద్మ భర్త జెల్ల భావనాఋషి అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని పీసీసీ అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి, ప్రధానకార్యదర్శి పున్న కైలాష్ చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

దరఖాస్తుల స్వీకరణ

బీబీనగర్ : పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న డ్రైవింగ్ లైసెన్స్‌ల మేళాలో భాగంగా సోమవారం బీబీనగర్‌లోని బీఆర్‌ఎస్ నాయకులు డ్రైవింగ్ లైసెన్స్‌ల దరఖాస్తులను స్వీకరించారు.

అదనపు కలెక్టర్‌పై లోకాయుక్తకు ఫిర్యాదు

యాదగిరిగుట్ట రూరల్ : యాదాద్రి భువనగిరి అదనపు కలెక్టర్ భాస్కర్ రావుపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మక్కల దుర్గయ్య అనే వ్యక్తి సోమవారం లోకాయుక్తకు ఫిర్యాదు చేశాడు. గ్రామంలోని అక్రమార్కుల అవినీతి గురించి గ్రీవెన్స్ డేలో ఫిర్యాదు చేస్తే, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవరించినందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసిన న్యాయవాదులు

భువనగిరి : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి జగదీశ్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య ఆధ్వర్యంలో న్యాయవాదులు కలిశారు. ఈ సందర్భంగా భువనగిరిలోని అసంపూర్తిగా ఉన్న అంబేడ్కర్ భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.

సద్వినియోగం చేసుకోవాలి

బొమ్మలరామారం : మండలంలో జలాల్‌పూర్ గ్రామంలో సోమవారం మేడ్చేల్ మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను సర్పంచ్ సంగిశెట్టి వెంకటేష్ ప్రారభించారు. ఈ సందర్భంగా 110 మందికి పరీక్షలు చేసి మందులను అందజేశారు.

దాతల సహకారం అభినందనీయం

బొమ్మలరామారం : ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ముందుకు వస్తున్న దాతల సహకారం అభినందనీయమని హెడ్మాస్టర్ సీ.వి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని జెడ్పీ హైస్కూల్‌తో పాటు ప్రైమరీ స్కూల్‌లకు దాతలు మాజీ సర్పంచ్ బోగ కల్పన వెంకటేష్, రాజిరెడ్డి, చిక్క నర్సింహ్మాలు విద్యార్థులకు నోట్ బుక్‌లను పంపిణీ చేశారు.

నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలి

మోత్కూరు : నల్లగొండ జిల్లా కేంద్రం నుంచిమోత్కూరుకు గతంలో కొన్నేళ్లుగా నడిచిన నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నల్లగండలో ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో పీఏ పాండయ్య కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట నాయకులు శ్రీనివాస్, దీక్షిత్, సోము యాదవ్ ఉన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

వలిగొండ : డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్టీ వీడిన సందర్భంగా మండల కేంద్రంలో ప్రధానరహదారిపై కాంగ్రెస్ నాయకులు సోమవారం రాత్రి టపాసులు కాల్చారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రమేశ్, అశోక్, ముత్యాలు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల హర్షం

రాజాపేట : వీఆర్‌ఏల విధులను రద్దు చేస్తూ వారికి రాష్ట్ర ప్రభుత్వం పేస్కేల్ విధానాన్ని అమలు చేస్తూ జీఓ 81 విడుదల చేసిన సందర్భంగా సోమవారం వీఆర్‌ఏలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మైలారం కృష్ణ, జిల్లా కోన్వీనర్ వీఆర్‌ఏలు జగన్, మహిళా కోకన్వీనర్ గజ్వెల్ కవిత, వీఆర్‌ఏలు చంద్రకళ, మహాలక్ష్మి, నర్సింహులు, భవాని, ఉపేంద్ర, స్రవంతి, స్వరూప, బాలయ్య, బబిత, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ జీఓ 81 విడుదల చేసినందుకు గాను మోత్కూరు మండలం గ్రామ రెవెన్యూ సహాయకులు సోమవారం వారి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకులు సూరారం యాదయ్య, ఆకుల సైదులు, మాధవి, ఎం.రవి, బలరాములు, పరశురాములు, పెద్దులు, మహమ్మద్, నర్సయ్య, శ్రీను, పాల్గొన్నారు.